## కథ

# ఒక ఒకాటి పకోడు

**వడ్లమన్నాటి గంగాధర్**

**"నిజం చెప్పండి! నన్ను ఏమార్చి మీరు ఏ పరాయి స్త్రీతోనో అక్రమ సంబంధం పెట్టుకొని నాకు ( ్యాయం చేయట్లేదు కదా!" అంది ః గదాంబ కళ్లు పెద్దవి చేసి తన భర్త వంః చూస్తూ.**

''అబ్బా రోజూ నీతో ఇదే తంట ఈ ప్రశ్నే రోజుకి పదిసార్లు వేస్తావ్. అయినా వరో పనీ పాటా లేని వాళ్లు నేనంటే కిట్టని వా నా మీద ఏవో పుకార్లు పుట్టిస్తే వాటిని నువ్వు మ్మి నన్ను ఇలా రోజూ అనుమానించి, అవః నించి నా దుంప తెంచడం సరికాదు'' అన్నాడ సుబ్బారావ్ ముఖాన్ని చిట్లిస్తూ.

''అంటే? నేను మరీ అంత అనుః న పక్షిలా మిమ్మల్ని సాధిస్తున్నానా!'' అంది జః ంబ ఉక్రోషంగా.

''కాక మరేవిటి చెప్పు. ఏదీ పూ ా వినవు. ఇలాగే మొన్నటికి మొన్న 'ఆ ఏంటి ( రా! చాన్నాళ్లకి ఫోన్ చేశావ్! ఎలా ఉన్నావ్?' అ అడిగేసరికి ఎవరా ఉమ? ఫోన్లో దాని యోగక్షేః లు అంత ఆత్రంగా అడుగుతున్నారంటే! దా , మీకూ మధ్య ఏదో సంబంధం ఉండే ఉంట ది. మర్యాదగా అదెవరో చెప్పండి అని ఆవేశంత ఊగిపోయి ఆ ఫోన్ని నేలకేసి కొట్టబోయి కాలుకేసి కొట్టావ్. దాంతో ఆ ఫోన్ ముక్కలైం . నా కాలు పచ్చడైంది. ఆఖరికి ఆ ఫోన్క చేసింది అమ్మాయి కాదు అతను నా చిన్నన స్నేహితుడని, ఆయన పూర్తి పేరు ఉమామ ేశ్వరరావు అని, ఆ పూర్తి పేరుని ఉమా అని ష చేసి ఫోన్లో ఉమా అన్నానని నేను నీకు నచ్చ ప్పేసరికి.. అలాగా అని సింపుల్గా మెడలో తాళి సి కళ్లకద్దుకొని క్షమించమన్నావ్. అలాగే నిన్న ః నిన్న ఆ వంటమనిషి పీనుక్కి ఏదో మాట్లాడ చేతకాక నీ దగ్గరకొచ్చి.. అమ్మగారూ నాకు వాం లు అవడానికి కారణం అయ్యగారేనండి అని అ చెప్పి తగలడిందే అనుకో! దాని మాటలు ను పూర్తిగా వినొద్దూ? అలా వినకుండా ఒక్క ఉదుటున దొంగల మీద పోలీసులు పడి లాఠీచా ేసినట్టుగా నా మీద పడి నా చెంపలు వాచేలా ల ాకాయలు, తలబొప్పి కట్టేలా మొట్టికాయలు ి నా చేత కంటతడి పెట్టించావ్. చివరకి ఆ ంటమనిషి నేను తనకిచ్చిన నూనె పకోడీల వల తన కడుపులో తిప్పి వాంతులు చేసుకున్నానః ాకు చెప్పి, నిన్నాపి ఉండకపోతే ఈపాటికి నేను పరమపదించి నా చిన్నదినం కూడా అయ్యేది. అంతెందుకు? ఈ రోజు పొద్దున ఆ ఎదురింటావిడ వాళ్ల నాలుగేళ్ల బాబుని ఎత్తుకుని అన్నం తినిపిస్తూ చూడు, చూడు అంకుల్ అంటూ నా వైపు చూపించడంతో.. నేనూ వాళ్ల బాబుని ఉద్దేశించి ఓ ఫ్లయింగ్ కిస్ ఇచ్చి టాటా చెప్పాను. ఆ సీన్ని చివర్లో చూసిన నువ్వు తొందరపడి నా చెవి మెలిపెట్టి బరబరా లోనికీడ్చుకెళ్లి నీ బలాన్నంతా చూపుడు వేలూ, బొటనవేళ్లలోకి తెసుకొచ్చి నాకు తొడపాశం పెట్టేసరికి ప్రాణం విలవిల్లాడి, నేను గిలగిలా కొట్టుకున్నా బయటి వాళ్లు వింటే పరువుపోతుందని నోట్లో అరుపుని నోట్లోనే అణుచుకున్నాను'' అన్నాడు సుబ్బారావ్.

''అదేంటండి! అలా మాట్లాడతారు! నేను మాత్రం మిమ్మల్ని కొట్టాలని కోరుకుంటున్నానా? ఏదో మీ మీద అనుమానం రాగానే నాలో ఉద్రేయత్నంగా ఓ అలజడి మొదలవుతుంది. ఆ అలజడిలోంచి ఆవేశం, ఆ ఆవేశంలోంచి ఆగ్రహం మొదలై మిమ్మల్ని ఇలా బాధపెడుతున్నానండి'' అని దిగులు స్వరంతో పలికి, తాళిని కళ్లకద్దుకుంది జగదాంబ.

'పతిని పచ్చడి పచ్చడిగా కొట్టి పసుపులాడు కళ్లకద్దుకోవడమేంటో పైత్యపు పాతివ్రత్యం కాకపోతే' అని మనసులో తిట్టుకుని.. ''ఏంటి ఎక్కడికైనా వెళ్తున్నావా? పట్టుచీర కట్టావ్!'' అన్నాడు సుబ్బారావ్ ఆశ్చర్యంగా.

''అదేనండి మన పక్కింటి వదినగారు సత్యనారాయణస్వామి వ్రతం చేస్తున్నారట. నన్ను రమ్మన్నారు. అందుకే ఈ కొత్తచీర, ముస్తాబూ'' అంది జగదాంబ మురిసిపోతూ.

''సర్లే. త్వరగా వెళ్లిరా. లేకపోతే వ్రతానికి ఆలస్యమైపోతావ్'' అని జగదాంబని పంపించి.. 'హమ్మయ్య నాలుగ్గంటలదాకా రాదు. కాస్సేపు మనశ్శాంతిగా ఉండొచ్చు' అని వంటగది వైపు నడిచాడు సుబ్బారావ్.

వ్రతం అయ్యాక భోజనాల టైముకి మరో చీర కట్టుకుని వెళ్దామనుకుని ఇంటికొచ్చింది జగదాంబ. 'అబ్బ! ఎంత బాగా చేశారు వ్రతం. సాక్షాత్తూ ఆ స్వామే దిగివచ్చాడా అన్నంత వైభవంగా జరిపించారు' అనుకుంటూ ఇంట్లోకి వచ్చింది. కానీ సుబ్బారావ్ ఎక్కడా కనిపించలేదామెకి. కానీ హాలులో టీవీ, ఫ్యాన్ మాత్రం ఆన్ చేసి ఉన్నాయి. 'ఎక్కడికెళ్లాడీయన' అని మనసులో అనుకుని, ఏవండీ అని పిలుద్దామనుకున్నది ఎందుకో ఆ పిలుపుని పీకలోనే నొక్కేసి, వంటింటి నుండి వినిపిస్తున్న మాటల్ని అనుసరించి ఆ వైపు పిల్లిలా అడుగులో అడుగు వేస్తూ నడవసాగింది. ఆమె బుర్రలో అనేకమైన ఆలోచనలు గిర్రున తిరుగుతున్నాయ్. ఒకవేళ ఈ వీధిలో కొందరు అను కుంటున్నట్టు ఆయన వంటమనిషి చిలకమ్మతో ఏ చిలిపి పనో చెయ్యట్లేదు కదా అని మనసులో అనుకుని, పళ్లు నూరుకుంటూ ఆవేశంగా వంటగదికి దగ్గరగా వెళ్లిన ఆమెకి ముందు చెళ్లుమన్న శబ్దం, ఆ తర్వాత ''మా ఆవిడ్ని అంత మాటంటావా? నువ్వొక్క క్షణం కూడా ఇక్కడ పనిచేయొద్దు పో'' అని చిలకమ్మపై మండిపడుతున్న సుబ్బారావ్ కనిపించాడు జగదాంబకి.

ఏం అర్థంకాని జగదాంబ... ''ఏమైంది? ఏం జరిగింది! నాకు తెలియాలి'' అంది ఇద్దరి వంకా ఉరిమి చూస్తూ.

''ఏం లేదు జగదాంబ. నాకు కొంచెం తలనొప్పి అనిపించి కాఫీ పెట్టమంటే చిలకమ్మ విసుక్కుంది. యజమానంటే లెక్కలేదా? అని నేను దబాయించి అడిగిన ఒక్క మాటకి 'మీ దెయ్యం పెళ్లాం తిట్టినా, కొట్టినా, తన్నినా నోరెత్తలేరు గానీ నా మీద పెత్తనం చేయడానికి మాత్రం రెడీ' అని ఇంకా ఏవో మాటలని నన్ను గడ్డిపరకలా మాట్లాడేసరికి కోపం ఆపుకోలేక ఇలా...'' అన్నాడు సుబ్బారావు.

ఏదీ పూర్తిగా వినే అలవాటు లేని జగదాంబ మండిపడుతూ చిలకమ్మకి జీతం ఇచ్చేసి ''తక్షణం పనిలోంచి వెళ్లిపో'' అని తనని మారు మాట్లాడనివ్వకుండా బయటికి పంపేసింది. పశ్చాత్తాపం నిండిన కళ్లతో సుబ్బారావ్ కాళ్లపై పడి ''క్షమించండి. ఇంకెప్పుడూ మిమ్మల్ని అనుమానించి బాధపెట్టను'' అంది ఉబికి వస్తున్న కన్నీళ్లు అద్దుకుంటూ.

''పోనీలే ఇన్నాళ్లకి నీలో మార్పు వచ్చింది. అదే చాలు'' అని తనని భుజాలు పట్టుకు పైకి లేపి ఆప్యాయంగా హృదయానికి హత్తుకున్నాడు.

ఆ మరుసటిరోజు ఉదయం ఆఫీసుకి వెళ్తున్న సుబ్బారావ్ పొరుగు ఫ్రెండ్ ప్రసాదరావు ''ఏదో



ఏమైనా మీరు గ్రేటండి సుబ్బారావ్ గా ఁ,
నిజంగా భర్త అనే పదానికి మీరే నిర్వచ ''
అన్నాడు వెటకారంగా. సుబ్బారావు క్వ స్
మార్కు ఫేసు పెట్టాడు.

''అలా అర్థం కానట్టు చూస్తారేంటి సుబ్బా వు
గారూ. నిన్న మీ వంట మనిషి మీ ఆవిడ గు ంచి
ఒక్క మాట నోరుజారినందుకే మీరు ఆమె ంప
చెళ్లుమనిపించి బుద్ధి చెప్పారటగా. అందుక ఈ
ప్రశంసలు'' అన్నాడు ప్రసాదరావు నవ్వుతూ

''ఓ... అదా! అసలు జరిగిందేమిటంటే నా
వంటమనిషి చిలకమ్మకి, నాకూ మధ్య ఎఫైర్ కు
తెలుసు కదా. ఆ సంగతి మా ఆవిడకి చెప్పే వని
నన్ను బ్లాక్‌మెయిల్ చేసి నా దగ్గర తెగ డబ్బు ంజే
స్తోంది. అందుకనే నిన్న మా ఆవిడ వంట గది ప్పు

వస్తున్నట్టు తన పట్టీల శబ్దం వల్ల తెలిసిపోయి కంగారుపడుతుండగా సడెన్‌గా నా బుర్రలో మెరిసిన ఆలోచన అది. పరుచూరి బ్రదర్స్ లెవెల్లో ఆ కథ అల్లి చెప్పేశాను. అలాగే ఆ కట్టుకథకి మరింత బలం చేకూరాలని ఆ కథకి ముందు చిలకమ్మ చెంప పగులకొట్టాను. మా ఆవిడ సంగతి నీకూ తెలుసుగా. మహా తొందరపాటు. మా వంట మనిషి ఏం చెప్పేదీ వినకుండా బయటికి గెంటిపారేసింది. మా ఆవిడ అనుమాన జబ్బు, మా వంట మనిషి బ్లాక్‌మెయిలింగ్ పీడ లాంటివి ఒకేసారి వదిలిపోయాయి. అంతేకాదు ఇక మా ఆవిడ నన్ను చచ్చినా అనుమానించదు. కాబట్టి నా ఇష్టం వచ్చినట్టు నా లైఫ్ నేను ఎంజాయ్ చెయ్యొచ్చు'' అని ముప్పై రెండు పళ్లూ బయటపెట్టి హుషారుగా నవ్వాడు సుబ్బారావ్.

ప్రసాదరావ్ నెత్తిన తాటికాయ పడ్డట్టు షాకయ్యాడు.

''ఏంటి! ప్రసాదరావ్‌గారూ ఈ ట్విస్టుకే అంతలా షాకవ్వాలా?'' అన్నాడు సుబ్బారావ్ వ్యంగ్యంగా.

''నేను షాకయ్యింది మీ ట్విస్టుకి మాత్రమే కాదు తమరు మర్చిపోయిన లంచ్ బాక్స్ మీకిద్దామని తీసుకొచ్చిన మీ ఆవిడ, మీ మాటలు విని వీరావేశంతో ఊగిపోవడం చూసి కూడా'' అని ప్రసాదరావ్ అనడంతో జీవచ్ఛవంలా బిగుసుకుపోవడం సుబ్బారావ్ వంతైంది.